www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 8 జనవరి 2023
5
చిత్తూరు



నేడు ఘంటసాల గానామృతం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఘంటసాల జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఘంటసాల గానామృతం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బలిజ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షులు రవి నాయుడు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఘంటసాల కోడలు కష్ణకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. చిత్తూరు నగరంలోని ఘంటసాల అభిమానులు, సినీ గీతాల అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఘంటసాల సంఘం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, మురుగేషన్, పార్థసారథి నాయుడు, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ల 54,237, టీచర్ల 3,545 మంది ఓటర్లు

అభ్యంతరాలుంటే తెలపండి : కలెక్టర్



రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ విడుదల చేయడం జరిగిందని, అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్లు, టీచర్ల ఓటర్ల జాబితాలను విడుదల చేయడం జరిగిందని అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆధార్ లింకేజీ మార్చి 31వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్రోల్మెంట్ అధికారిగా వ్యవహరిస్తున్న డిఆర్ఒ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్-ఎస్ఆర్ 2023 మేరకు ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 15లక్షల 43వేల 730 మంది ఉన్నారని, ఇందులో పురుషులు 7,65, 833 కాగా, మహిళలు 7,77,784 మంది ట్రాన్స్ జెండర్‌లు 113 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి 1000 మంది పురుషులకు 1016 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా మహిళలు ఎక్కువగా నగిరిలో ఉన్నారని తక్కువగా కుప్పం నియోజకవర్గంలో ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫైనల్ జాబితా విడుదల చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లాలో 54,237 మంది గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోగా, టీచర్ల స్థానానికి సంబంధించి 3,545 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మొత్తం ఎమ్మెల్సీ స్థానానికి గాను ప్రస్తుత ఆరు జిల్లాల పరిధిలో 383061 మంది, టీచర్ల స్థానానికి 26, 888 మంది ఓటర్లుగా నమోదు అయి ఉన్నారని ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇవ్వవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో వారీగా ఇప్పటికే జాబితాలు ఇవ్వడం జరిగిందని ప్రతి 14మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇటీవల మార్పులు చేర్పుల్లో కొంత సంఖ్య పెరగడంతో ఈ ప్రతిపాదనలను తిరిగి పంపడం చేశామని తెలిపారు. ఆధార్ అప్డేషన్‌కు సంబంధించి మార్చి31 వరకు సమయం ఉందని ఈ కార్యక్రమం వేగవంతంగా చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆ విధంగా అందరూ కషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే నామినేషన్ల రోజు వరకు స్వీకరించడం జరుగుతుందని, టీచర్ల ఓటు నమోదు కార్యక్రమంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, ప్రతి ఆర్డీవో కమిటీ మెంబర్లుగా ఉంటారన్నారు. జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌డిసి పర్వీన్, ఆర్డీవోలు శివయ్య, సజన ఇతర తహశీల్దార్లతో పాటు రాజకీయ పార్టీల నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగారాజు, బహుజన సమాజ్ పార్టీ నుంచి నాగరాజు, బిజెపి నుంచి రామభద్ర, సిపిఐ నుంచి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి మురుగేష్ లు పాల్గొన్నారు.

దొంగఓట్లను రద్దు చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో జరిగిన అవకతవకలపై నిర్దిష్టంగా పదేపదే సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ అధికారులు సమగ్ర సర్వే చేయకపోవడం సరైనది కాదని, వెంటనే అనర్హులను రద్దు చేయాలని శనివారం కలెక్టర్ నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు 145 పోలింగ్ బూత్‌లో పిసిఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన దానిలో 834 మొత్తం ఓట్లు టీచర్లవి ఉంటే అందులో 150ఓటర్లు లేనివారికి ఇవ్వడం దారుణం అన్నారు. ఆధారాలతో సహా ఇచ్చిన అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఒకపోలింగ్ బూత్‌లోనే ఇంతమంది ఉంటే జిల్లావ్యాప్తంగా ఎంతమంది ఉంటారో అని ప్రశ్నించారు. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన మెమో ఆధారంగా ప్రైవేటు టీచర్లను మూడు సంవత్సరాల బ్యాంక్ స్టేట్మెంట్లను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

జీవో నంబర్ 1పై సర్వత్రా నిరసన



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా తీసుకొచ్చిన జీవో నంబర్ 1పై సర్వత్రా నిరసన మొదలయ్యింది. తీసుకొచ్చిన మరుసటిరోజే చంద్రబాబు పర్యటనపై ఉక్కుపాదం మోపడం సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. రాజకీయ పక్షాలే కాకుండా ప్రజాసంఘాలు, ఉద్యోగసంఘాలు సైతం అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ఈ జీవో నంబర్‌ను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనకు బందోబస్తు నిర్వహించకుండా ఘటనలకు కారణమైన రాష్ట్ర ప్రభుత్వం, ఈ పర్యటనలనే బూచిగా చూపి జీవో నంబర్ 1 తీసుకొచ్చి ఎక్కడా ర్యాలీలు, సభలు జరపరాదంటూ హుకుం జారీ చేసింది. అఖిలపక్షం నేతలు ప్రత్యక్ష ఆందోళనకు దిగి చీకటి జీవోను వెనక్కి తీసుకోవాలంటూ నినదించాయి.

ప్రజాస్వామ్య పద్ధతిలో తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి నిరసన తెలిపే ఏకైక మార్గం ర్యాలీలు, ధర్నాలు, బహిరంగసభలే. అయితే వీటిని అణచివేసేలా జీవో నంబర్ 1 తీసుకొస్తూ తమ జీవో సమర్థనీయమని మంత్రులు, ఎంఎల్ఎలు చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ నేపథ్యంలోనే జీవో తీసుకొచ్చిన మరుసటిరోజే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గంలో ఎంఎల్ఎ హోదాలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. జీవో నంబర్ 1 అమల్లో ఉందని, ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని పలమనేరు డిఎస్‌పి ముందస్తు నోటీసులు ఇచ్చి హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా ప్రచారరథాలను సీజ్ చేసి పోలీసులు తమ ఆధీనంలోనే మూడు రోజులూ ఉంచుకున్నారు. తన సొంత నియోజకవర్గానికి ఎంఎల్ఎ రాకూడదా? అని తెలుగు తమ్ముళ్లు వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తత నెలకొని స్వల్ప లాఠీఛార్జి జరిగింది. కుప్పంలో మూడు రోజుల పాటు సాగిన మూడు రోజుల పర్యటన అత్యంత బందోబస్తు మధ్య సాగింది. ముఖ్యంగా వామపక్షాలు అధికార పార్టీ తీరును తప్పుబట్టాయి. ప్రత్యక్ష ఆందోళనకు దిగి జీవో కాపీలను దహనం చేస్తూ నిరసన తెలియజేశారు. ఉద్యోగసంఘాలు మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని, పిఆర్‌సి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఇస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి వెనక్కి తగ్గారు. ప్రత్యామ్నాయంగా జీపిఎస్ తీసుకొస్తామని చెప్పారు. పేరివిజన్‌లోనూ ఇతర రాష్ట్రాల కంటే దారుణంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో టీచర్లు, ఉద్యోగులు చలో విజయవాడ నిర్వహించి తమ నిరసన తెలియజేయడంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన చంద్రబాబు పర్యటలను సాకుగా చూపి ప్రతిపక్షాల, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల గొంతు నొక్కేలా జీవో నంబర్ 1 తీసుకొచ్చి విమర్శలను మూటగట్టుకుంది. వచ్చే ఎన్నికల్లో తమ స్పందన ఏంటో ఎన్నికల్లో చూపిస్తామని, జగన్మోహన్‌రెడ్డి ఒంటెద్దుపోకడతో తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని ముక్తకంఠంగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

'పల్లెబాట'లో ప్రజల ఆదరణ మరువలేనిది

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



బీసీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- సోమల: మండలంలో నాలుగు రోజులుగా జరుగుతున్న పల్లెబాట కార్యక్రమంలో ప్రజల ఆదరణ మరువలేనిదని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా చంద్రబాబు నాయుడు తనని విమర్శించే పనిలో ఉన్నాడని, రాజకీయాల్లో ఎంత మంచి చేసినా, చెడుగా చిత్రీకరించి విమర్శించే వారు చాలా మంది ఉంటారని ఆరోపించారు. శనివారం సోమల మండలంలో నాలుగవ రోజు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. మొత్తం నాలుగో రోజల పాటు సోమల మండలంలో 164 పల్లెలు పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలుసమస్యలను క్షేత్రస్థాయిలో అప్పటికప్పుడే పరిష్కరించారు. కందూరు, వల్లిగట్ల, కామిరెడ్డిగారిపల్లి పంచాయతీల పరిధిలోని 38పల్లెల్లో పర్యటించారు. పల్లెబాట సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కందూరులో ప్రసంగించారు. ఈసందర్భంగా చంద్రబాబు విమర్శలపై తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు కావాలని తనను టార్గెట్ చేస్తున్నారని, సంబంధం లేకపోయినా తన పేరును కావాలని తీసుకొచ్చిమరి తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత మూడు రోజులుగా చంద్రబాబు నాయుడు అదే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. పుంగనూరు ప్రాంతంలో అంతా శాంతియుతంగా ఉంటే, ఇక్కడే ఏదో జరుగుతుందని అసత్యాలు ప్రచారం చేస్తూ తనపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా నియోజకవర్గంలో, రాష్ట్రంలో పేదరికం చూసి అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్ అండగా ఉండి, నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా సిఎం వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఆవులపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం ప్రస్తుతం కొనసాగుతుందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఇకపై సోమల, పరిసర ప్రాంతాలకు తాగు, సాగు నీరుకు ఎటువంటి ఇబ్బందీ ఉండదని తెలిపారు. ఈ స్థాయిలో నియోజకవర్గం అభివద్ధి చేసుకునే అవకాశం వస్తుందని, తాను కూడా ఎప్పుడూ ఊహించలేదని వివరించారు. పల్లెబాటలో బాగంగా శనివారం బాలప్పగారిపల్లిలో బిసి కమ్యూనిటీ హాల్, పాతూరులో సచివాలయం, కందూరులో ఆర్ఓ ప్లాంట్, సచివాలయ భవనాలు ప్రారంభించారు. సర్పంచులు బాషా మసూద్, సౌజన్య, ఎంపీటీసీ కళ్యాణి, ఎంపీపీ ఈశ్వరయ్య, వైసిపి నాయకులు బాలకష్ణ, బాలసుబ్రమణ్యం, మెకానిక్ బాష, అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం కందూరులో ఆవిష్కరించారు. మండల యూటీఎఫ్ అధ్యక్షులు వెంకటరమణ, జనరల్ సెక్రెటరీ హరినాథ్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం కందూరు జడ్పీ హైస్కూల్‌లో ఉన్నత పాఠశాల సిబ్బంది యుటిఎఫ్ మండల కార్యవర్గం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.



యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడి

బాబు తీరు బాధాకరం : ఎంపీ



వార్డుల్లో పర్యటిస్తున్న ఎంపి మిథున్ రెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో చేసిన తీరు బాధాకరమైందని, జీవో నెంబర్ ఒకటిని తుంగలో తొక్కి దానికి విరుద్ధంగా కార్యక్రమం నిర్వహించడం మంచిది కాదని రాజంపేట పార్లమెంటు సభ్యుడు లోక్సభ ప్యానల్ స్పీకర్ మిథున్ రెడ్డి అన్నారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా పుంగనూరు మున్సిపాలిటీలో 3,7 ,8 వార్డులలో మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా అధ్యక్షతన శనివారం పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు కుప్పం పర్యటన మూడు రోజులు నిర్వహించడం పోలీసులు అనుమతి లేకుండా చేపట్టడం చట్టానికి విరుద్ధంగా పూర్తిగా నిర్వహించారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ఇటీవల జరిగిన సంఘటన దష్టిలో ఉంచుకొని జీవో నెంబర్ ఒకటి తెచ్చిందని దాని నిబంధనలు పాటించకుండా ప్రజల జీవితాల ప్రమాదకర పరిస్థితుల్లో సమావేశాన్ని నిర్వహించుకోవడానికి పోలీస్ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాంటిది నియోజకవర్గంలో పలనచోట మీటింగ్ పెడతామని కానీ తెలుపకుండా పూర్తిగా చట్ట విరుద్ధంగా చేపట్టడమే కాకుండా దానిపై రాద్ధాంతం చేసి వీళ్ళ ప్రవర్తించిన తీరు బాగా లేదన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చి జీవో టిడిపి వైసిపి కమ్యూనిస్టులకైనా జీవో వర్తిస్తుందన్నారు. ఇటీవల జరిగిన సంఘటనలు పునరావతం కాకుండా ఉండాలని జీవో తేవడం జరిగిందన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో ప్రజాసమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని గడపగడప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్, జానపద కళల అభివద్ధి చైర్మన్ నాగభూషణం, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి జ్ఞాన ప్రసూన చంద్ర రెడ్డి యాదవ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎండి అమ్ము, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవో 1 రద్దు అయ్యే వరకు పోరాటం సాగిద్దాం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి- పలమనేరు: ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే రాష్ట్రప్రభుత్వం జీవో 1ను తెరపైకి తెచ్చిందని, ఈ జీవో రద్దుకు రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వం తెచ్చిన జీవో1ని నిరసిస్తూ స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా జీవో నెంబర్ ఒకటిని తీసుకురావడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే హక్కులకు భంగం కలిగించే జీవోలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు, ర్యాలీలు, సభలు నిర్వహించుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, కానీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ప్రజాస్వామ్య గొంతులను నొక్కే విధంగా జీవో నెంబర్ ఒకటినీ తీసుకురావడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఈ విధానాలన్నింటిని తీసుకువచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాసమస్యలపైన రోడ్లమీదకి వచ్చిన సంఘటన ముఖ్యమంత్రికి గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాపాడాలని ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి జీవో నెంబర్ ఒకటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు, జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, ఎఐటియుసి డివిజన్ నాయకులు మద్దెల సుబ్రమణ్యం, ప్రజానాట్యమండలి యువజన నాయకులు ప్రతాప్, శివకుమార్, పార్థసారధి, పాకాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు

రవాణా శాఖలో 42 మందికి కారుణ్య నియామకం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రవాణాసంస్థలో పనిచేస్తూ గతంలో మరణించిన వారికి నియామకపు ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నిలబడేలా వత్తికి గౌరవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన మాట మేరకు 42 మందికి నియామకపత్రాలను కలెక్టర్ శనివారం సాయంత్రం అందించారు. ఆర్టీసీలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబసభ్యులకు న్యాయం చేస్తానని చెప్పిన మాట మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం 42మందికి పోస్టింగులు ఇచ్చారు. వీరిలో వీఆర్వో గ్రేడ్-2, 11 మందికి, గ్రామ సర్వేయర్లుగా ఇద్దరు, సభార్డినేట్లు 13 మందికి, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లుగా 8 మంది , పంచాయతీ కార్యదర్శులుగా 8మందికి నియామకపు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందించారు. నియామకపు ఉత్తర్వులు అందుకున్న వారు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

జెవివి వ్యవస్థాపకులు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి- కార్వేటినగరం: భావిభారత పౌరులైన నేటివిద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించి విజ్ఞాన సమాజాన్ని నిర్మించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించడం ద్వారా తెలుసుకోవాలనే తపన పెరుగుతుందని తద్వారా శాస్త్రీయతను పెపొందించవచ్చు అన్నారు. సామాజిక రుగ్మతలకు శాస్త్రీయ వైఖరిలే కారణమని ఉదాహరించారు. రానున్న రోజుల్లో కాబోవు ఉపాధ్యాయులుగా నవవిజ్ఞాన సమాజ నిర్మాణం మీచేతుల్లో ఉందని వివరించారు. తరగతి గదిని బోధనానుకూలంగా మార్చుకోవడం, విద్యార్థులకు పుస్తక పాఠాలే కాకుండా జీవిత పాఠశాలను, మెళుకువలను నేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ చెంగల్ రాజు, ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం గాజుల నాగేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమణారెడ్డి, డైట్ అధ్యాపకులు ప్రభాకర్, వెంకటరమణ, శ్రీనివాసులురెడ్డి నిర్మల, సునీత, అనిత, వరలక్ష్మి, సూపరింటెండెంట్ కపావతి ఛాత్రోపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి


అర్హత ఉన్న కుటుంబాలకు లబ్ధి: డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: అర్హత ఉన్న ప్రతి ఒక కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం మండలంలోని మొండివెంగనపల్లి పంచాయతీలో సర్పంచ్ పోటుగారి లలిత భాస్కర్ ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మొండివెంగనపల్లి ,బండమీద ఇండ్లు, హరిజనవాడ, బలిజమొండి వెంగనపల్లి గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన ప్రతిఒక్క కుటుంబాన్ని పలకరించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారమార్గాన్ని చూపారు. వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందుతున్నాయని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడీఓ ఆఫీసు ఆవరణంలో సమావేశం నిర్వహించారు. పెంచిన పింఛన్లను లబ్ధిదారులైన 820మందికి రూ 2,18,71,500 చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుకుమార్, ఎంపీపీ నాగరాణి, వైసిపి మండల అధ్యక్షులు పేట ధనంజయరెడ్డి, కామసాని పద్మానాభరెడ్డి, ఎంపిటిసి రమాసుబ్రమణ్యం, వెదురుకుప్పం సర్పంచ్ శిల్ప, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మాంబేడు ఎంపిటిసి గుణశేఖర్ యాదవ్, బ్రహ్మణపల్లె మాజీసర్పంచ్ శ్యామల, ఎంపీడీవో సుధాకర్ రావు, తహశీల్దార్ పుల్లారెడ్డి, ఏపీఎం ఇందు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటి సిఎం

పిడియాట్రిక్ వార్డులో వెంటిలేటర్ల ఏర్పాటుకు చర్యలు



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగంలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సత్వరమే వైద్యసేవలు అందించేందుకు అనేకచర్యలు చేపడుతున్నదని, ఈసేవలను ప్రజలకు సకాలంలో అందించేందుకు వైద్యఆరోగ్యశాఖ పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ తెలిపారు. శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో 2022 ఏప్రిల్ నుండి 2022 డిసెంబర్ వరకు జరిగిన ప్రసూతి మరణాలకు సంబంధించి సంబంధిత మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ వర్కర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా వైద్యసేవలను విస్తతం చేసేందుకు అనేక సంస్కరణలను చేపట్టిందని, ఈ సంస్కరణలన్నింటినీ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చేసే అంశంలో డాక్టర్లు, ఆశా, ఏఎన్ఎం అంగన్వాడీ వర్కర్, ఇలా ప్రతిఒక్కరు కీలకపాత్ర పోషిస్తారని వీరందరూ తమ విధులను మరింత బాధ్యతగా నిర్వర్తించడం ద్వారా ప్రసూతి మరణాలను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రసూతి మరణాలు జరగకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో గర్భం దాల్చిన మహిళలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, సుఖప్రసవం జరిగేలా చూడాలన్నారు. హైరిస్క్ గర్భవతులపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. చిత్తూరు జిల్లా ప్రధాన ఆస్పత్రిలో పీడీ యాట్రిక్ వార్డులో వెంటిలేటర్లు లేదనే విషయం సమావేశంలో కలెక్టర్ దష్టికి తీసుకురాగా వెంటనే ఈవార్డులో వెంటిలేటర్ల ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్‌ను కలెక్టర్ ఆదేశించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం అనే విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలే అందించేలా క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన పెంపొందిం చాలన్నారు. జిల్లాలో మెటర్నల్ మోర్టాలిటి రేషియో (ఎంఎంఆర్) 35.5గా కలదని, ఇన్ఫాంట్ మోర్టాలిటిరేట్ 5.3గా కలదని, డిసిహెచ్ ఎస్‌డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రకాశం కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో భాగంగా 15 ప్రసూతి మరణాలకు సంబంధించిన కేసుల వివరాలను సంబంధిత డాక్టర్, ఎఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలతో సమీక్షించారు. ఈసమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ నాయక్, డిఐఓ డాక్టర్ రవిరాజు, డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం అన్నాక్యాంటీన్



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: టీడీపీ సహకారంతో ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్‌తో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు రోజూ ఓ పూట కడుపునిండా భోజనం లభించడం వరం లాంటిదని చిత్తూరు నగరంలోని మిట్టూరు మాజీ కార్పొరేటర్ వసంత్ కుమార్ అన్నారు. చిత్తూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకటేష్ కుమారుడు జె వి శివప్రసాద్ 34వ పుట్టినరోజు సందర్భంగా శనివారం వెంకటేష్ , శివప్రసాద్ లతో పలువురు టీడీపీ నేతలతో కలిసి వసంత కుమార్ కేక్ కట్ చేశారు. తర్వాత టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అన్నా క్యాంటీన్ లో అన్నదాతలు వెంకటేష్, శివప్రసాద్ లతో పాటు వసంత్ కుమార్ కలిసి 150మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు, పాలసముద్రం మండలాల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్, రాజేంద్రన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీధర్ యాదవ్, టిడిపి నేతలు కోదండ రెడ్డి, ఉమేష్ రెడ్డి ,విజయ్ కుమార్ రెడ్డి ,జ్యోతి రెడ్డి ,నెల్లెపల్లి సుబ్రమణ్యం, మునిరాజులయాదవ్, జ్యోతి యాదవ్ , జీవరత్నం , కొత్తపల్లి రమేష్, గుండయ్య, వినాయకం, బుజ్జిబాబు, శేఖర్ , ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రారంభాలకు సిద్ధంగా ప్రభుత్వ భవానాలు




ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని ఆర్కేవీబీపేట, కేశవకుప్పం పంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ప్రారంబానికి ముస్తాబు ఆర్కేవీబీ పేట పంచాయతీలో ఇందిరాకాలనీలో ఆర్వోప్లాంట్, అలాగే ఆర్కేవీబీపేట నందు రూ.15 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు, రాజుల కండిగలో ఆర్వోప్లాంటు ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అలాగే రూ.40 లక్షలతో నిర్మాణం చేపట్టే మిని స్కంధపుష్కరిణీ పనులకు భూమి పూజ, అలాగే ఎంఎం. విలాసం గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ భవనాన్ని 12 గంటలకు ప్రారంభిస్తారు. ఒంటి గంటకు మునిరెడ్డి కండిగ దళితవాడలో ఆర్వోప్లాంట్, కేశవకుప్పం పంచాయతీలలో జీలావారికండ్రిగ గ్రామంలో ఆర్వోప్లాంట్ సుమారు రూ.కోటతో నిర్మాణాలు చేపట్టిన అభివద్ధి పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి హాజరై ఎంపీపీ లతతో కలసి ప్రారంభిస్తారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివద్ధి పనులు పరుగులు తీస్తుండటంతో ఆయా గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానికు నాయకులు ప్రారంబానికి సిద్ధమైన భవనాలను ముస్తాబు చేస్తున్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి



ప్రజాశక్తి-యాదమరి: చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. శనివారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోడిగుట్ట గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఐదు సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలన్నారు. గర్భిణులకు టీకాల గురించి అవగాహన కల్పించారు. మాతాశిశు మరణాలను నివారించేందుకే ప్రతిఒక్కరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లక్ష్మీపతి, ఎంఎల్‌హెచ్‌పీ లోకేశ్వరి, మహిళా ఆరోగ్య కార్యకర్త భాగ్యమేరీ, ఆశా కార్యకర్త భూదేవి తదితరులు పాల్గొన్నారు.

జీడీనెల్లూరు హైస్కూల్ తనిఖీ



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరులోని హైస్కూల్‌ను శనివారం జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. పలు రికార్డులు, విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాన్ని పరిశీలించారు. స్కూల్లోని పలు తరగతి గదులకి వెళ్లి విద్యార్థుల వద్ద పలు పాఠ్యాంశాలపై ప్రశ్నించి వారి వద్ద సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి సూచనలు చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయలుఉ సమయ పాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హేమలత, టీచర్లు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత తప్పక పాటించాలి



విద్యార్థులకు ఐరన్ మాత్రలు వేస్తున్న సూపర్వైజర్ సుశీల సునీత

ప్రజాశక్తి - పాలసముద్రం: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యం పాలు కాకుండా ఉంటారని పిహెచ్‌సి సూపర్వైజర్ సుశీల తెలిపారు. మంగళవారం శ్రీకావేరి రాజుపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఎం శ్యామలమ్మ, ఎంఎల్‌హెచ్ఓ సునీత సమీక్షంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. డైటింగ్ పేరుతో చాలామంది విద్యార్థులు అతి తక్కువగా తింటూ బలహీనతను గురవుతుంటారని, అటువంటివారు మంచి పోషక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థులు కచ్చితంగా ఐరన్ టాబ్లెట్ వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఐఎన్ టాబ్లెట్లు వేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రేవతి, ఆశ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగాదికి జగనన్న కాలనీల్లో గృహ ప్రవేశాలు



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో జగనన్న గృహకల్ప పథకంలో ఎంపికైన లబ్ధిదారులు గృహాలను త్వరతగతిన పూర్తిచేసి ఉగాది నాటికి గృహ ప్రవేశాలు జరిగే విధంగా అధికారులు కార్యాచరణ చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో గృహనిర్మాణశాఖ అధికారులు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో అధ్యక్షతన సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన నవరత్నాలలో భాగంగా జగనన్న గహకల్ప ముఖ్యమైనదని మండలంలో 1649 గహాలు మంజూరు కాగా 504 గహాలు పూర్తయ్యాయని ఇంకా ప్రారంభం కాగా పునాది స్థాయిలో 204, స్లాబుస్థాయిలో 304గహాలు ఉన్నాయని వాటిని లబ్ధిదారులు త్వరగా నిర్మించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రభుత్వం అన్నివిధాల సహకరిస్తుందని అధికారులు సమన్వయంతో మండలంలో మంజూరైన గృహాలను అలసత్వం లేకుండా పూర్తిచేసి ప్రభుత్వం తరుపున పేదలకు కానుకగా ఇవ్వాలన్నారు. ఇప్పటికే మండలంలో గృహనిర్మాణశాఖ ద్వారా సుమారు రూ.17కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశామన్నారు. ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉండడం, నిధుల లేమి లేకుండా గ్రామీణాభివద్ధి ద్వారా రుణసహకారం అందించడం, రానున్న మూడు నెలలు వాతావరణం అనుకలంగా ఉండడం వలన గహ నిర్మాణాలు పురోగతి సాధించాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామ సచివాలయం వారీగా లక్ష్యం నిర్దేశించి జనవరి నెలాఖరులోగా మండలంలో కనీసం197 గహాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బసవరాజు కండ్రిక సమీపంలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్లనిర్మాణాలను ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ హౌసింగ్ చంద్రశేఖర్ రెడ్డి, విస్తరణ అధికారి పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గణపతి, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు నిర్మించాలని ఉద్దేశంతో జగనన్న కాలనీలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి శనివారం మండలంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష దినోత్సవం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



అందులో భాగంగా ఎంపీడీవో కష్ణయ్య హౌసింగ్ ఏఈ శ్రీధర్ శనివారం మండలంలో జరుగుతున్న జగనన్న గృహకల్ప కాలనీలను పరిశీలించారు. జరిగిన పనికి బిల్లు వచ్చినాయా అని ఎంపీడీవో లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న కాలనీలలో గహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు. జిఎంఆర్‌పురం, శ్రీరంగరాజపురం, బసివిరెడ్డిపల్లి, వేణుగోపాలపురం జరుగుతున్న జగనన్న కాలనీలను పరిశీలించారు. జగనన్న కాలనీలను సర్వాంగ సుందరంగా, అన్ని వసతులతో తీర్చిదిద్దడానికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లనిర్మాణాలు వేగవంతంగా చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు అన్నారు.


నిర్మాణ పనులను వేగవంతం చేయండి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలో నిర్మిస్తున్న కమ్యూనిటీ స్యానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణపనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ద్వారా జరుగుతున్న స్వచ్ఛ భారత్‌లో కమ్యూనిటీ స్యానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణ పురోగతి, జల్‌జీవన్ మిషన్ పథకం పురోగతిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగజ్యోతితో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 488 కమ్యూనిటీ స్యానిటరీ కాంప్లెక్స్‌లు మంజూరు కాగా ఇప్పటివరకు 299 పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన కాంప్లెక్స్‌ల నిర్మాణ పురోగతిపై మాసపు లక్ష్యాలను నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. జల్‌జీవన్ మిషన్‌కు సంబంధించి 37,8,612 హౌస్‌హోల్డ్స్‌కు గానూ ఇప్పటి వరకు 20,383 ఇళ్ళకు ఇంటింటికీ కుళాయి కనెక్షన్‌లు ఇవ్వడం జరిగిందని, జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని సూచించారు.

ప్రతిపక్షంపై దాడులు మాని అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అధికార వైసిపి నాయకులు ప్రతిపక్షాలపై విమర్శలు మాని మండలాన్ని అభివద్ధి చేయాలని మండల టిడిపి నాయకులు ఆనంద్ కుమార్ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశామని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. అదేవిధంగా వీరప్పల్లి పంచాయితీలో అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన భవననిర్మాణాలకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలపై విమర్శలు మాని మండల అభివద్ధికి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద,



ప్రధాన కార్యదర్శి చలపతి, ఎంపిటిసి సుబ్రమణ్యం, సర్పంచ్ రుద్రమనాయుడు, క్రిష్ణారెడ్డి, వేమారెడ్డి, వీరప్ప, గంగప్ప, సనావుల్లా, మాజీఎంపిటిసి నారాయణ, క్రిష్ణమూర్తి, మోహన్‌రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు ఉచిత న్యాయసేవలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరాశ్రయులకు కూడా ఉచిత న్యాయసేవలు అందిస్తామని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని న్యాకైనకట్టి వీధిలో మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో సపోర్ట్ సంస్థ అధ్యక్షులు జోసఫ్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గహంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎల్ఎస్ఎ జడ్జి డాక్టర్ కరుణ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ నిరాశ్రయులకు న్యాయపరమైనటువంటి సలహాలు, సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం న్యాయ సేవాసాధికార సంస్థ సహకారంతో నిరాశ్రయులకు మంజూరైన నూతన ఆధార్ కార్డులను పంపిణీ చేశారు. నిరాశ్రయుల కొరకు డాక్టర్ బాలాజీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే ఈ



వసతి గహంలో ఆహారం, పరిశుభ్రత చాలా బాగున్నాయని నిరాశ్రయులపై జోసెఫ్‌రాజుకున్న శ్రద్ధ చాలా బాగుందని అభినందించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ బాలాజీ, హెల్త్‌సెక్రటరీ కవిత, ఆశావర్కర్ రాధా, నిరాశ్రయుల వసతిగహ సిబ్బంది ప్రమీల, శశిరే, బాబు నిరాశ్రయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:
రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని, ఈకార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు గుర్తించిన అత్యంత ప్రాధాన్యతా పనులను ప్రారంభించేలా సంబంధిత శాఖల అధికారులు కషి చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గుర్తించిన పనుల పురోగతికి సంబంధించి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్కో, ఎంపిడిఓలతో పనుల పురోగతిపై కలెక్టర్ డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 612 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 1,941పనులకు సంబంధించి అప్‌లోడ్ కాగా రూ.5815.97లక్షల అంచనా వ్యయంతో కూడిన 1,880 పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 740 పనులు పురోగతిలో ఉండగా 168 పనులు పూర్తికావడం జరిగిందని, మిగిలిన పనులను కూడా వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ప్రజలకు అత్యంత అవసరమైన ప్రాధాన్యతా పనులను గుర్తించి వాటి వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇలా అప్‌లోడ్ చేసిన పనులను మంజూరు చేయడం జరుగుతుందని, వాటిని ప్రారంభించడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే అందుకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. పనుల పురోగతిపై సంబంధిత శాఖల జిల్లాస్థాయి అధికారులు తరచూ ఈఅంశంపై డివిజన్, మండల స్థాయి అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ చంద్ర శేఖర్‌రెడ్డి, నాగజ్యోతి, జెడ్పి సిఈఓ ప్రభాకర్‌రెడ్డి, సిపిఓ ఉమాదేవి, ట్రాన్స్‌కో ఎస్ఈ హరిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గంగిరెడ్డికి ఘన సన్మానం



ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: బంగారుపాళ్యం డిసిసిబి బ్రాంచ్ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్న గంగిరెడ్డికి చీఫ్ మేనేజర్‌గా ప్రమోషన్ లభించింది. విషయం తెలిసి శనివారం జిల్లా సింగిల్ విండో సొసైటీల ఉద్యోగస్తుల యూనియన్ అధ్యక్షులు విజయ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంరెడ్డి, సభ్యులు మునస్వామి, రామ్మూర్తి, గుణశేఖర్ గంగిరెడ్డికి పూలమాలవేసి దుశాల్వలతో ఘనంగా సన్మానం చేశారు.

సిసి రోడ్లను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో



ప్రజాశక్తి- ఐరాల: రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నట్టు జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పొలకల గ్రామపంచాయతీ గూడూరుపల్లి, గూడూరుపల్లి దళితవాడ, చల్లావారిపల్లి, నూతనంగా సిసిరోడ్లు నిర్మాణాలను పరిశీలించారు. చామంచిపురం గ్రావెల్‌రోడ్డు ప్రతిపాదనను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్సీ చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈపి ఆర్ఐ చంద్రశేఖర్ రెడ్డి, మండలం పిఆర్ఏఈ ప్రసాదు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుండ్లపల్లిలో 104 ఉచిత వైద్యసేవలు



ప్రజాశక్తి-ఐరాల: మండలంలోని గుండ్లపల్లి హెల్త్‌సెంటర్ వద్ద శనివారం ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెవి.పూర్ణలత 104 ఉచిత వైద్యసేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణలత మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరూ 104 వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీపీ, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి, మాత్రలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, హెల్త్ సూపర్వైజర్ శంకరమ్మ, ఎంఎల్‌హెచ్ పి.సౌజన్య, ఏఎన్ఎం విమల, ఆశా వర్కర్లు భారతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి సంత గేటు సమీపంలో ఉన్న గహాలకు కొంతకాలంగా గెట్‌వాల్ లేక నీటి సమస్య ఉండేది. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ కృష్ణారెడ్డికి గ్రామస్తులు తెలియజేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి జెసిపి సహాయంతో పైప్‌లైన్ నూతన గేట్‌వాల్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలు పరిష్కరించారు. ఆయన వెంట వైస్ సర్పంచ్ రాజేంద్ర, వైసిపి పంచాయతీ కార్యకర్త సుబ్రహ్మణ్యం రెడ్డి, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

పీఆర్సీ డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి- పలమనేరు: 11వ పిఆర్‌సికి సంబంధించి బకాయిలు, పీఆర్సీ డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలతో విశ్రాంత ఉద్యోగులు సతమతమవుతున్నారని, ఆరోగ్య సమస్యలు ఎదురై తీవ్రఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు.

రూ.5 లక్షల విలువైన మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని బెంగుళూరు- చెన్నై రహదారిలో శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్సై సుధాకర్ రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో దండపల్లి క్రాస్ వద్ద ఇన్నోవా కారులో రూ.5 లక్షలు విలువ చేసే మద్యం తరలిస్తూ ఉండటాన్ని గుర్తించి మద్యం, కారుతో పాటు ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మద్యం తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వీరు గంగవరం మండలానికి చెందిన చెన్నారెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, అనిల్‌గా గుర్తించారు. అనంతరం కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఎస్ఐని సిబ్బందిని డీఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించి రావర్డును అందించినట్లు ఎస్ఐ తెలిపారు.

చిరుత దాడిలో వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-సోమల: సదుం గార్గేయనది ఒడ్డుపై బహిర్భూమికి వెళ్లిన ఓ వృద్ధుడిని పొదలచాటున దాగి ఉన్న చిరుత దాడి చేసి గాయపరిచిన సంఘటన జాండ్రపేట వద్ద జరిగింది. బాధితుడి కథనం మేరకు.. జాండ్రపేటకు చెందిన వెంకటరమణ అతని స్నేహితుడు ఉదయం 7 గంటల ప్రాంతంలో గార్గేయ నది ఒడ్డుకు వెళ్లారు. ఆ సమయంలో చిరుత వెంకటరమణపై దాడి చేసి గాయపరిచింది. సమీపంలోని అతని స్నేహితుడు గట్టిగా కేకలు వేయడంతో చిరుత పారిపోయింది. వెంటనే గాయపడ్డ వెంకటరమణను సదుం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. దీనిపై అటవీశాఖ అధికారులు స్పందిస్తూ చిరుత దాడి చేసే అవకాశం లేదని.. మచ్చులు కలిగిన కుక్క దాడి చేసి ఉండవచ్చని తెలిపారు. చిరుత వద్ధుడిపై దాడి చేసిన ప్రదేశాన్ని అటవీ శాఖ అధికారులు పరిశీలించారు.

జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నెల్లిపట్ల, పంచాయతీ పరిధిలోని కురువూరు, తిమ్మయ్యగారిపల్లి గ్రామాల్లో ఎస్సై వెంకట నరసింహులు సందర్శించారు. శనివారం గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో జల్లికట్లు నిర్వహించకూడదని, అలాగే జూదం, పేకాట వంటివి వాటిని దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఏవైరా నిబంధనలు మీరి జల్లికట్లు నిర్వహించినా, జూదం పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్ చిన్న బుడ్డమ్మ, సాంబయ్య, వైస్ ఎంపిపి రూపా జయకుమార్, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఏ' విటమిన్ ఆరోగ్యాన్నిస్తుంది

ప్రజాశక్తి- బంగారుపాలెం: ఏవిటమిన్ మాత్రలు ఆరోగ్యనందిస్తాయని అంగన్వాడీ కార్యకర్త రత్నకుమారి అన్నారు. శనివారం మండలంలోని తగువారిపల్లి పంచాయతీలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ విటమిన్ మాత్రల వలన మంచి ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికంగా ఎదగడానికి ఏ విటమిన్ మాత్రలు మంచిదన్నారు. 1 నుండి 5 సంవత్సరాల పిల్లలకు 5 నెలల నుండి 11నెలల వయసు వారికి ప్రభుత్వ సూచించిన మోతాదులో అందించాలని అలాగే కడుపులో నులిపురుగులు నశించేందుకు ఆల్బండోజోలె మాత్రలు 1 సంవత్సరం నుండి 5 సంవత్సరం లోపు పిలల్లకు దంచి నున్నగా చేసి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వాలంటీర్స్ ఢిల్లీ బాబు, గ్రేడ్స్ సిబ్బంది ముజహిద్, ఆశవర్కర్ శాంతి, గ్రేడ్స్ సంస్థ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

వార్షిక ప్రణాళిక తయారు చేయాలి

ప్రజాశక్తి- ఐరాల: ఐరాల మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండలంలో పనిచేసే ప్రధానోపాధ్యాయులకు 2023-24 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించిన విద్యా వార్షిక ప్రణాళిక మరియు హేబిటేషన్ వార్షిక ప్రణాళిక తయారు చేయాలని ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యావార్షిక ప్రణాళిక పై తగు సూచనలు ఇచ్చారు.

సచివాలయ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి- యాదమరి: చిత్తూరు జిల్లా గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా ప్రేమ్‌సాగర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం చిత్తూరు జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు జి.రాజేష్, ప్రధానకార్యదర్శి అజయ్‌కుమార్, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగస్తుల అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్‌సాగర్, అసోసియేట్ అధ్యక్షులుగా సురేంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటరమణ, వైస్‌ప్రెసిడెంట్‌లుగా ఆవుల వరలక్ష్మి, ఆర్.వాణి, టి.రాకేష్, ఏ.గోపికష్ణ, శివకుమార్, ఏ.రామచంద్రన్, కోశాధికారిగా కె.ఆర్థర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కోదండ నాయక్, జాయింట్ సెక్రటరీగా ఏ.అనిల్, గౌతమ్, శ్రీకాంతి సుమన్, ఎ.వినోద్ కుమార్‌ను ఎన్నుకున్నారు.రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్.అజయ్‌కుమార్, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాజేష్, ఉపాధ్యక్షులు కే.నాగేశ్వరరావు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లావణ్య, పాల్గొన్నారు.